క్లుప్తంగా

నేడు ఏర్పేడు మండలంలో ఎమ్మెల్యే ప్రచారం

ఏర్పేడు: ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆదివారం ఏర్పేడు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేయనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్ తెలిపారు. ఆదివారం ఉదయం 7.30 గంటలకు పల్లంపేట నుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పల్లంగొల్లపల్లి, పల్లం, చింతలపాలెం, వెంకటాపాలెం, బండివానిపల్లి, పరమాలపల్లి, మల్లంపల్లి, రాజులపాలెం, పంగూరు, పాగాలి, కుమ్మరికండ్రిగ, కాట్రకాయలగుంట, శివగిరిపల్లి, జంగాలపల్లి, కృష్ణంపల్లి, దుర్గిపేరి, నాగంపల్లి, నచ్చనేరి, ఆమందూరు, ఏర్పేడు, సీతారాంపేట, ఇసుకతాగేలి, పాతవీరాపురం, మాధవమాల, కొత్తవీరాపురం, మోదుగులపాలెం, కోబాక, బండారుపల్లి, మన్నసముద్రం, చిందేపల్లి వరకు రోడ్డు షో చేపడతారని వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తొట్టంబేడులో కాంగ్రెస్ ప్రచారం


ప్రచారం చేస్తున్న పోతుగుంట రాజేష్‌నాయుడు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్‌నాయుడు శనివారం తొట్టంబేడు మండలం దిగువ కొణతనేరిలో ప్రచారం చేశారు. ఎన్నికల్లో తనను ఆదరించాలని కోరారు.

ముక్కంటి సేవలో ఐఏఎస్ అధికారి

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం రాష్ట్ర బీసీ వెల్ఫేర్ చీఫ్ సెక్రటరీ అనంతరాము కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక అందజేశారు.

భాష్యకార్ల ఉత్సవమూర్తి ఊరేగింపు


ఊరేగింపులో భాష్యకార్ల ఉత్సవమూర్తి

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న భాష్యకార్ల ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉత్సవమూర్తి మాడవీధుల్లో విహరించారు. ఆలయంలో వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం నిత్య పూజాకైంకర్యాలు పూర్తి చేశారు. సాయంత్రం వైష్ణ అద్వైత మత ప్రచారకులైన భాష్యకార్ల ఉత్సవమూర్తిని తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చి మాడవీధుల్లో ఊరేగించారు. ఆలయానికి చేరుకున్న భాష్యకార్లకు ఆస్థానం నిర్వహించి నైవేద్య సమర్పణ చేశారు. ఈ కార్యక్రమాల్లో టీటీడీ ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయాధికారి నాగరాజు తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.

నలుగురిపై కేసు నమోదు

ఏర్పేడు: మండలంలోని మెదగులపాలెంలో దాడి చేసిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీరామ శ్రీనివాసులు తెలిపారు. మోదుగులపాలెం గ్రామానికి చెందిన వెంకటగిరి రాజేష్, అతని తల్లి గురవమ్మపై అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు, హరి, కృష్ణయ్య, నాగరాజు భూతగాదాతో ఈ నెల 1న దాడిచేసి గాయపరిచారు. బాధితుల ఫిర్యాదు మేరకు నలుగురుపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

సీసీఎల్ కాఫీ పరిశ్రమ చేయూత

వరదయ్యపాళెం: మండలంలోని సీసీఎల్ కాఫీ పరిశ్రమ వారు సీఎస్ఆర్ నిధులతో తహసీల్దార్ కార్యాలయానికి నూతనంగా అదనపు గదులను నిర్మించి, వాటిని అధికారికంగా ప్రారంభించి, పరిశ్రమ యాజమాన్యం శనివారం తహసీల్దార్‌కు అప్పగించింది. ఇటీవల కార్యాలయానికి సంబంధించి గదుల కొరతతో పూర్తిస్థాయిలో అధికారులు విధుల నిర్వహణ సమస్యగా మారింది. దీంతో గతంలో పని చేసిన తహసీల్దార్ గౌరిశంకరరావు గదుల కొరత సమస్యను సీసీఎల్ కాఫీ పరిశ్రమ యాజమాన్యానికి విన్నవించారు. దీనిపై స్పందించిన పరిశ్రమ యాజమాన్యం సీఎస్ఆర్ ద్వారా రూ.17లక్షలను మంజూరు చేసి, కార్యాలయ ప్రాంగణంలో 2 అదనపు గదులను నిర్మించింది. పనులు పూర్తికావడంతో అధికారికంగా తహసీల్దార్ ఉదయ భారతి, సీసీఎల్ పరిశ్రమ పీఆర్వో కిషోర్ చేతుల మీదుగా వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా గదుల సమస్యను తీర్చిన సీసీఎల్ పరిశ్రమ యాజమాన్యానికి తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం స్వాధీనం.. మహిళపై కేసు నమోదు

శ్రీకాళహస్తి(తొట్టంబేడు): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు చేసి 51 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు శ్రీకాళహస్తి రూరల్ సీఐ అజయ్‌కుమార్ తెలిపారు. శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరుకు చెందిన నాగభూషణమ్మ(65) మద్యం విక్రయిస్తున్నట్టు సమాచారం అందడంతో దాడి చేసినట్టు పేర్కొన్నారు.

ఈ జీవితం ప్రజాసేవకే అంకితం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి
- శ్రీకాళహస్తి మండలంలో ప్రజా ఆశీర్వాద పాదయాత్ర
- మీకు అండగా ఉండే నాయకుడిని గెలిపించాలని వినతి


శ్రీకాళహస్తి మండలంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి వీరతిలకం దిద్దుతున్న మహిళలు

శ్రీకాళహస్తి (తొట్టంబేడు) : నా జీవితం ప్రజాసేవకే అంకితమని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం శ్రీకాళహస్తి మండలం వెంకటాపురం, సుబ్బానాయుడుకండ్రిగ, రామలింగాపురం, బొక్కసంపాళెం, పుల్లారెడ్డికండ్రిగ, అమ్మపాళెం, చుక్కల నిడిగల్లు, టీఎంవీ కండ్రిగ, రాచగున్నేరి, చల్లపాళెం గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద పాదయాత్ర చేపట్టారు. ఆయనకు ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు భారీ గజమాలలు, కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండి సేవ చేశానని చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం తన సొంత నిధులను ఖర్చుచేసినట్టు గుర్తు చేశారు. అందరు నాయకుల్లా ఎక్కడో దూరంగా ఉండకుండా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నానని చెప్పారు. స్థానికంగా కార్యాలయాన్ని ఏర్పాటుచేసుకుని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్టు పేర్కొన్నారు.

ప్రజలకు అండగా నిలిచిన తనను తిరిగి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బర్రె హేమభూషన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బత్తిరెడ్డి, శంకర్‌రెడ్డి, మంగారెడ్డి, చెంగల్రాయులు, మునికృష్ణారెడ్డి, గుణశేఖర్, బత్తిరెడ్డి, వేణురెడ్డి, జయకృష్ణారెడ్డి, సుందరరామిరెడ్డి, మురగయ్య, గున్నయ్య, శంకరయ్య, మనోహర్, మధుసూదన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, గంగిరెడ్డి, సురేంద్రరెడ్డి, శేఖర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, వినోద్, జగదీష్, నరసింహులు, పెంచలయ్య, ఈశ్వర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, చంద్రారెడ్డి, రఘుకేశవరెడ్డి, వెంకట్రామిరెడ్డి, అంకయ్య, మధు, వినోదర్, చిట్టి, సింధూ, కరుణాకర్‌రెడ్డి, వినీత్, నాని, రాంబత్తిరెడ్డి, శాంతి, సుబ్బరత్నమ్మ, భాస్కర్‌రెడ్డి, గోవిందరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, రేఖ, నాగరాజు, రవి, శ్రీనయ్య, చుక్కల కిరణ్, దుర్గారాజు, చుక్కల ఎల్లయ్య, వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గురవారెడ్డి, ఎల్లప్పరెడ్డి, మునిరాజ, మురళీబాబు, చంద్రబాబు, భానుప్రకాష్, ప్రసాద్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభోష్, మహేష్, నవీన్, పద్మనాభం, రామచంద్రయ్య, పోలయ్య, డాక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి


అత్తూరులో ప్రచారం చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

రేణిగుంట: తన భర్త, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించాలని బియ్యపు శ్రీవాణిరెడ్డి కోరారు. ఆమె శనివారం రేణిగుంట మండలం అత్తూరు, అరుంధతీవాడ, దళితవాడ, అమ్మవారిపట్టెడ గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆమెకు ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో తాము చేసిన అభివృద్ధి పనులు, అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల కుటుంబం 30 ఏళ్లుగా చేసిందేమీ లేదన్నారు. ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి గెలిచిన నాలుగున్నరేళ్లలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. కరోనా కష్టకాలంలో ఎమ్మెల్యే ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి నియోజకవర్గ ప్రజలకు అన్నీ తానై సేవ చేశారని గుర్తు చేశారు. బొజ్జల కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు కరోనా సమయంలో పక్క రాష్ట్రాల్లో దాక్కున్నారని, ఇప్పుడు ఎన్నికలకు రెండు నెలలు ముందు వచ్చి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సంధ్యారాణి, జువ్వల దయాకర్‌రెడ్డి, సర్పంచ్ ప్రసాద్, నాయకులు వెంకట్రామిరెడ్డి, రవికుమార్‌రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, త్రివిక్రమ్, రామయ్య, బాల, సాంబ, హరినాథ్‌యాదవ్, సునీల్, చిట్టి యాదవ్, సతీష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం రిజర్వేషన్లు కొనసాగింపుపై హర్షం


సిరాజ్‌బాషా

శ్రీకాళహస్తి: ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్ కొనసాగిస్తామని సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరులో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో ప్రకటన చేయడం హర్షణీయమని జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు షేక్ సిరాజ్‌బాషా తెలిపారు. ఆయన శనివార విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగనన్న మైనార్టీలకు అండగా ఉన్నారని తెలిపారు. గతంలో వైఎస్సార్ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారని, నేడు వాటిని తాను కూడా కొనసాగిస్తామని జగనన్న స్పష్టం చేయడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబునాయుడు బీజేపీతో పొత్తు పెట్టుకుని డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. బీజేపీ, జనసేన, టీడీపీని నమ్మి ఓటు వేస్తే ముస్లింల రిజర్వేషన్ ఎత్తేసేందుకు మద్దతు ఇచ్చినట్టేనని పేర్కొన్నారు. ముస్లిం రిజర్వేషన్ కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

జగనన్న మళ్లీ సీఎం అయితేనే పేదల సంక్షేమం


రేణిగుంటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం


తొట్టంబేడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

రేణిగుంట: జగనన్న మళ్లీ సీఎం అయితేనే పేదల సంక్షేమం కొనసాగుతుందని, పెత్తందార్ల పాలన వస్తే పథకాలు ఆగిపోతాయని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. ఆయన శనివారం రాత్రి రేణిగుంటలో ప్రచారం చేశారు. దేశంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఇంటికే చేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కూటమి నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్సార్ సీపీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ నగేషం, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ రసూల్, కోఆప్షన్ సభ్యుడు హసన్, షబ్బీర్, బుజ్జమ్మ, రవి, రీటాబాయి, న్యాయవాది తిరుమల రెడ్డి, డాక్టర్ బాబు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి

శ్రీకాళహస్తి(తొట్టంబేడు):సీఎం జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. ఆయన శనివారం తొట్టంబేడు మండలం కొత్తకండ్రిగ, జ్ఞానాంబకండ్రిగ గ్రామాల్లో ప్రచారం చేశారు. నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబానికీ లబ్ధిచేకూరిందన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలందించినట్లు చెప్పారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు సిపాయి సుబ్రమణ్యం సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ నాయకులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, బాబు, డాక్టర్ రమణ పాల్గొన్నారు.

కూటమి ప్రచారంలో వలంటీర్


వడ్డిపాళెంలో కూటమి అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్న వలంటీర్ అంకయ్య

వరదయ్యపాళెం: టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో వరదయ్యపాళెం మేజర్ పంచాయతీ పరిధిలోని సచివాలయం-1కు చెందిన బి. అంకయ్య పాల్గొంటున్నారు. ఆయన ఇంటింటా ప్రచారం చేస్తున్నాడు. ఎన్నికల నియమావళిని సైతం లెక్కచేయకుండా పంచాయతీ పరిధిలోని వడ్డిపాళెంలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం గమనార్హం.

సొంత పార్టీలోకి బాబు


బాబును పార్టీలోకి ఆహ్వానిస్తున్న నూకతోటి రాజేష్

నారాయణవనం: మండలంలోని డీకే పాళెం పంచాయతీకి చెందిన నాయకుడు బాబు టీడీపీ నుంచి సొంత పార్టీ అయిన వైఎస్సార్ సీపీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి డీకే పాళ్యంలో సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ప్రచారం చేస్తున్న సందర్భంగా బాబు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజేష్ వైఎస్సార్ సీపీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. పది రోజుల క్రితం టీడీపీలో చేరిన బాబు మళ్లీ వెనక్కి వచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, స్థానిక నాయకుడు కిరణ్ పాల్గొన్నారు.

మద్యం, డబ్బు పంపిణీపై నిఘా పెంచండి


పిచ్చాటూరు: అధికారులకు సూచనలు ఇస్తున్న జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్‌కుమార్ ఘోష్

పిచ్చాటూరు: ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు పంపిణీపై నిఘా పెంచాలని పోలీసు, స్థానిక ఎన్నికల అధికారులకు జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్‌కుమార్ ఘోష్ ఆదేశించారు. ఆయన శనివారం స్థానిక పాల్ట్రీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ సరైన లెక్కలు చూపకుండా రూ.50 వేలు కన్నా ఎక్కువ నగదు రవాణా చేస్తే సీజ్ చేయాలని ఆదేశించారు. ఆర్వో నరసింహులు, తహసీల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


సత్యవేడు: మండలంలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి నియోజవర్గాల జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ గోష్ పరిశీలించారు. శనివారం సత్యవేడు మండలంలోని దాసుకుప్పంలో 2, మదనంబేడు 3, రాజగోపాలపురం 2, సత్యవేడులో రెండు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, పాలిటెక్నిక్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్, ఎంపీడీఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్ నరసింహులు, డీఎస్పీ శ్రీనివాసరావు, ఏఈఆర్వో రామాంజనేయులు, సీఐ, ఎస్‌లు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ ఏజెంట్లు సైనికుల్లా పనిచేయాలి


మాట్లాడుతున్న ఆరణి సుధాకర్‌రెడ్డి

వరదయ్యపాళెం: ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడానికి బూత్ లెవెల్ ఏజెంట్లు సైనికులా పనిచేయాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత ఆరణి సుధాకర్ పిలుపునిచ్చారు. బుచ్చినాయుడు కండ్రిగలోని పార్టీ కార్యాలయంలో శనివారం మండలంలోని బూత్ లెవెల్ ఏజెంట్లకు జగనన్న కోసం మేము సిద్ధం, మా బూత్ సిద్ధం వర్క్‌షాపు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వారిని బూత్ వరకు తీసుకెళ్లి ఓటును వేయించాలని కోరారు. టీడీపీకి అవకాశం ఇస్తే ప్రజాస్వామ్య వ్యవస్థలంటినీ నాశనం చేసి, జన్మభూమి కమిటీల ద్వారా మళ్లీ అవినీతికి తెర లేపుతారని తెలిపారు. తిరుపతి జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ వేలూరు రాకేష్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మునిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, మణినాయుడు, సాయినాయుడు, గురునాథం, గురవయ్య, మునికృష్ణారెడ్డి, ప్రసాద్‌పాల్, జేసీసీ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, కోటేశ్వరరావు, హరిప్రసాద్, ఇమామ్‌బాషా, మునిరాజా పాల్గొన్నారు.

40 మంది వలంటీర్ల రాజీనామా


రాజీనామా పత్రాలను ఈఓపీఆర్డీకి అందజేస్తున్న కారిపాకం వలంటీర్లు

వరదయ్యపాళెం: మండలంలోని వివిధ సచివాలయాలకు చెందిన 40 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను మండల ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ చిరంజీవికి అందజేశారు. అనంతరం వారందరూ వైఎస్సార్‌సీపీ కండువాలు ధరించి తామంతా జగనన్న గెలుపునకు సిద్ధమని వెల్లడించారు.


కేవీబీపురం మండలంలో రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరిన వలంటీర్లు

నవరత్నాలు దేశానికే ఆదర్శం


నాగలాపురం: సన్నిధివీధిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్

నాగలాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన నవరత్నాల పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. ఆయన శనివారం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు ఆధ్వర్యంలో నాగలాపురం పంచాయతీలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించి, ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. నాగలాపురం సర్పంచ్ చిన్నదొరై సుధ, జేసీఎస్ మండల కన్వీనర్ మోహన్ మొదలియార్, జేబీఆర్ స్కూల్ చైర్మన్ మునిరత్నం, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీష్‌రెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు బొర్రా మాధవీరెడ్డి, ఉపసర్పంచ్ సునీత, మహేష్‌రెడ్డి, శ్యామ్, పళణి, కులశేఖర్‌రెడ్డి, షాబుద్దీన్, ఆనందయ్య, ధ్యానవేలు, రాజ, సచివాలయ కన్వీనర్ అంకయ్య, దేశప్పన్, ధనరాజ్, దేశన్, కల్పన పాల్గొన్నారు.

టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ కష్టాలే

సత్యవేడు: టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి ఓటు వేస్తే, కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే.సునీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం పుదుకుప్పం, మదనంబేడు, మదనంబేడు దళితవాడ, ఆంబాకం, పేరడం, సీతారాంపేట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి ఎంపీగా గురుమూర్తిని, ఎమ్మెల్యేగా నూకతోటి రాజేష్‌ను గెలిపించాలని కోరారు. సింగిల్ విండో అధ్యక్షుడు కేవీ నిరంజన్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి కే.చంద్రశేఖర్‌రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, జిల్లా మహిళ విభాగం నేత మస్తాని, వ్యవసాయ కమిటీ అధ్యక్షుడు కే. శ్యాంప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడు ఈ. గోవిందస్వామి, మండల యువత అధ్యక్షుడు వంశీకృష్ణ, సర్పంచులు రమేష్, వెంకటేశన్, రవిరెడ్డి, శ్రీనివాసులు రెడి, ఎంపీటీసీ సభ్యుడు వీడీ శరవణన్, రాబర్ట్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శెల్వం, ఎస్. హరీష్, ధనపాల్, కేశవన్, బి.దీనా, ఆర్ హరిబాబు, ఎం.రవి, సోము పాల్గొన్నారు.

నేడు నూకతోటి రాజేష్ ప్రచారం

పిచ్చాటూరు: వైఎస్సార్ సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఆదివారం పిచ్చాటూరు మండలంలో ప్రచారం చేస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలపతిరాజు తెలిపారు. ముడియూరు, అడవికండ్రిగ, రామగిరి, రజానగరం, రామాపురం, చెంచురాజు కండ్రిగ వరకు ప్రచారం చేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జగనన్న కోసం మేమూ సిద్ధం


బుచ్చినాయుడుకండ్రిగ: వీఎస్‌పురంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని వీఎస్ పురంలో శనివారం సర్పంచ్ సిద్ధమ్మ, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, గురవయ్య, భాస్కర్‌రెడ్డి, ఆధ్వర్యంలో జగనన్న కోసం మేము సిద్ధం, మా గ్రామం సిద్ధం, మాబూత్ సిద్ధం కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు.

ఇంటింటా విస్తృత ప్రచారం

వరదయ్యపాళెం: వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ఇందిరానగర్, కురింజలం, అంబూరు, కళత్తూరు, బత్తలవల్లం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకునేందుకు మీ అందరి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ చిన్న, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, నాయకులు వీరభద్రం, శివా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యం


ప్రచారం చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: మహిళల ఆర్థికాభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌సీపీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి తెలిపారు. ఆమె శనివారం శ్రీకాళహస్తిలోని 16వ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. జగనన్న ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. చేపట్టనున్న అభివృద్ధిని తెలియజేశారు. ఎన్నికలు వచ్చిన ఆరు నెలల ముందుకు నియోజకవర్గానికి వచ్చిన ప్రతిపక్ష పార్టీ నాయకులు ప్రజలపై కపట ప్రేమ చూపుతున్నారని, వారి మాటలను నమ్మొద్దన్నారు. ఈ నాలుగేళ్లలో ప్రజల గురించి పట్టించుకోని నాయకులు మనకు అవసరమా అని ప్రశ్నించారు. నిత్యం అందుబాటులో ఉండే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని కోరారు. ఎమ్మెల్యేగా నాలుగు మాడవీధుల్లో భూగర్భ విద్యుత్, దక్షిణ కైలాస ముక్తిధామం వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. పగడాల రాజు, సిరాజ్ బాషా, ఫజల్, షకీర్, జమీర్, శశి, జులేషా, మీర్జా, లాల్‌బాషా, కలామ్, చోట, సతీస్, అప్సర్, షబ్బీర్, మురళియాదవ్, శివయాదవ్, దీపిక, ప్రమీల, పంతులు, అమాన్, చంద్ర , గోరా, పలస కుమారస్వామి, చిర్రి నాగేశ్వరరావు, పద్మ, మీసాల నాగరాజు, ప్రభాకర్, కరుణాకర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



ఏర్పేడు: మండలంలోని ముసలిపేడుకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు గురవయ్య, దాము, బాలాజీ, వెంకటేష్, వేలాయుధం, ఏడుకొండలు, సంతోష్, అశోక్, నరేష్, ప్రసాద్, తులసీరాం, భాస్కర్, చంద్రబాబు, భాను, రాజేష్, రవి, ఈశ్వర్, కుమార్ తదితర 30 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి


ప్రచారం చేస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు


ఇసుకతాగేలిలో ప్రచారం చేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

శ్రీకాళహస్తి: అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. ఆయన శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని 13వ వార్డులో ప్రచారం చేశారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. పగడాల రాజు, వేలూరు రమేష్, లత, కంఠా ఉదయ్, సెన్నేరుకుప్పం శేఖర్, మొగరాల గణేష్, కొండూరు నరసింహులు, అంజూరు లక్ష్మణ గిరిబాబు, శరవణ, కార్తికేయన్, పులి రామచంద్ర, ముత్తయ్య, చింతామణి పాండు, ఆవుల శ్రీనివాసులు, చాన్‌బాషా, పుట్టం రాజా ముదిరాజ్, పాలమంగళం రవి, గరికపాటి చంద్ర, ఆర్ముగం, గిరిగౌడ్, మురళి, మున్నా, నాగరాజు, మునిరెడ్డి బాలిశెట్టి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల ముమ్మర ప్రచారం

వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని 30వ వార్డులో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జిరెడ్డి, ముత్తురెడ్డి, మధురెడ్డి, దాముర్రెడ్డి, రెడ్డిపల్లి మురళి, శ్రీరాములు, హేమంత్ రెడ్డి, కార్తీక్‌రెడ్డి, సాయిరెడ్డి, గోపి, ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఇంటింటా ప్రచారం

ఏర్పేడు : వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం ఏర్పేడు మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా ప్రచారం చేశారు. ఇసుకతాగేలిలో సర్పంచ్ గురవమ్మ, వైఎస్సార్ సీపీ మండల అధికార ప్రతినిధి కందాటి ప్రభాకర్‌రెడ్డి, కొత్తవీరాపురంలో గాండ్ల శివకుమార్, ప్రభు, గాండ్ల మురగయ్య, అంజిమేడులో సర్పంచ్ తాతేకాల్వ మోహన్‌రెడ్డి, లోకనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మేర్లపాకలో సర్పంచ్ గంగాధరం, ఎంపీటీసీ భరత్‌కుమార్, బండారుపల్లిలో వైస్ ఎంపీపీ తిరుపతి జనార్దన్‌రెడ్డి, మన్నసముద్రంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి ప్రచారం చేశారు. ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, ప్రస్తుత వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. మునిరెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి మేమూ సిద్ధం

రేణిగుంట: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ విజయం సాధించేందుకు మేమంతా సిద్ధమని గురవరాజుపల్లి సర్పంచ్ డి.షైనాజ్‌బీ అన్నారు. ఆమె శనివారం సాయంత్రం 250 మంది పార్టీ కార్యకర్తలతో కలిసి గురవరాజుపల్లిలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈనెల 13వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. దేవరపల్లి రహీం, రైతు సలహా మండలి నియోజకవర్గ చైర్మన్ శంకర్‌రెడ్డి, అబ్దుల్లా, చినబాబు, సిద్దు, రహంతుల్లా, నాగూర్ సాహెబ్, మీరా సాహెబ్, సాయిబాబా, వార్డు సభ్యులు శీను, సురేష్, గ్రామ నాయకులు మస్తాన్, ఖాసీం, రఫీ, ఇస్మాయిల్, షారుక్, చిన్నా, తాతయ్య, శివ ముదిరాజ్, ముస్తఫా, అల్లా ఉద్దీన్, అల్లాబాష, మునార్, నౌద్దీన్ తదితరులు పాల్గొన్నారు.